
WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

# నవతరం
తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్, రాజమండ్రి | సంపుటి : 12 | సంచిక : 356 ఆదివారం 10-5-2026 | పేజీలు : 4 | వెల : 5-00

## మంత్రి బండి సంజయ్ కొడుకు
# భగీరథ్ సుద్దపూసేం కాదు..

- భగీరథ్‌పై మహేంద్ర వర్సిటీలో రెండు ర్యాగింగ్ కేసులు
- బాలికపై మూడుసార్లు లైంగికదాడికి యత్నించారు17ఏండ్ల
- బాలికకు కేంద్ర మంత్రి కొడుకు భయపడ్డడా?
- ముఖ్యమంత్రి సిట్ వేస్తరా? సీబీఐకి సిఫార్సు చేస్తరా?
- వ్యవహారంపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి
- బీజేపీ మహిళా నాయకులు స్పందించాలి
- బండిని కేంద్ర క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి
- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ డిమాండ్



మిగతా 2లో

హైదరాబాద్, **నవతరం**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్ సుద్దపూసేం కాదు.. హనీట్రాప్ చేయడానికి జేమ్సబాండ్ 007 అంతకన్నా కాదు.. అతడు ఖైదీ నంబర్ 786 అని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. 'బండి సాయిభగీరథ్‌పై మహేంద్ర యూనివర్సిటీలో రెండు ర్యాగింగ్ కేసులు ఉన్నాయి, తాజాగా పేట్ బషీరాబాద్ ఠాణాలో పోక్సో కేసు నమోదైంది. 17 ఏళ్ల బాలికపై మూడుసార్లు లైంగిక దాడికి యత్నించాడు. న్యూ ఇయర్ సందర్భంగా మత్తు మందు కలిపి లైంగికదాడికి యత్నించారు' అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కానీ దొంగేదొంగ అన్న చందంగా బాలిక కుటుంబం నుంచి తనకు ప్రాణహాని ఉన్నదని బండి సంజయ్ కొడుకు కరీంనగర్ ఠాణాలో ఫిర్యాదు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. 'ఉన్నత కుటుంబానికి చెందిన మైనర్ తల్లిదండ్రులు రూ. 50వేలు తీసుకుంటారా?



# ఐదు రోజుల ఉత్కంఠకు తెర

- క్లైమాక్స్‌లో ఆదుకున్న వీసీకే, ఐయూఎంఎల్
- ఐదు రోజుల ఉత్కంఠకు తెర
- పతాక సన్నివేశంలో మరింత హైడ్రామా
- రాత్రి 7 గంటలకు కేరళ ప్రయాణానికి గవర్నర్
- ఈలోపు 'మద్దతు' కోసం టీవీకే ప్రయత్నాలు
- సాయంత్రం 4కు వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు
- దారిలోనే గవర్నర్ అపాయింట్‌మెంట్ రద్దు
- ఎట్టకేలకు 6.35 గంటలకు మళ్లీ ఆహ్వానం
- ప్రమాణానికి ఓకే.. 13లోగా బలనిరూపణకు ఆదేశం
- చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణం

మిగతా 2లో

## వైద్య పరికరాల కొనుగోలు వ్యవహారంపై మంత్రి సత్య ఆదేశం

2లో

- ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని సూచన
- 'ఆంధ్రజ్యోతి' కథనాలపై స్పందన
- కార్పొరేషన్‌లో ప్రక్షాళన అవసరం



# కడపలో 'సర్కిల్' రచ్చ!



- టిప్పుసుల్తాన్ సర్కిల్ కోసం ఓ వర్గం పట్టు
- హనుమాన్ సర్కిల్ కోసం మరో వర్గం ధర్నా
- రాళ్లదాడి..పోలీస్ లాఠీచార్జి..

2లో



## తమ్మిడిహట్టి వద్ద కేవలం
# 2వేల క్యూసెక్కులే

- మండువేసవిలోనూ 6వేల క్యూసెక్కుల ప్రవాహం
- తమ్మిడిహట్టి వద్ద కేవలం 2వేల క్యూసెక్కులే:హరీష్
- మేడిగడ్డకు మరమ్మతులు చేతగాక తమ్మిడిహట్టి వద్ద కాంగ్రెస్ డ్రామాలు
- కాళేశ్వరాన్ని కించపరిస్తే,ముక్తీశ్వరుడి చేతిలో శిక్ష తప్పదు
- కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో 150 మీటర్లకు ఒప్పందం జరిగితే తట్టెడు మట్టెందుకు తీయలే..
- ప్రాజెక్టులపై మంత్రులకు కనీస అవగాహన లేకపోవడం దారుణం
- పక రాష్ట్రాలను రెచ్చగొట్టడం కాదు..కేసీఆర్‌లా ప్రయోజనాలు కాపాడాలి

సిద్దిపేట/సిద్దిపేట **నవతరం**
: మేడిగడ్డ బరాజ్‌కు మరమ్మతులు చేతకాక గాలికొదిలేసి కాంగ్రెస్ సర్కార్ తమ్మిడిహట్టి అంటూ డ్రామాలు చేస్తున్నదని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు దుయ్యబట్టారు. కాళేశ్వరాన్ని నిర్లక్ష్యం చేస్తూ బీఆర్ఎస్‌పై దుష్ప్రచారం చేస్తున్నదని మండిపడ్డారు. ప్రాజెక్టును కించపరిస్తే ముక్తీశ్వరుడి చేతిలో శిక్ష తప్పదని.. కారుచీకట్లో కాళేశ్వరమే ఆశాదీపమని ఆయన పేర్కొన్నారు. తమ్మిడిహట్టి విషయం లో 150 మీటర్లకు మహారాష్ట్రతో ఒప్పం దం జరిగితే, కాంగ్రెస్ సర్కార్ తట్టెడు మట్టి కూడా ఎందుకు ఎత్తిపోయలేదని సూటిగా ప్రశ్నించారు. ఎల్‌నినో ప్రభావంతో వచ్చే ఏడాది కరువు వస్తుందని తెలిసినప్పుడు హడావుడిగా బావి తవ్వినట్టు కాకుండా ఉపద్రవాన్ని ఎదుర్కొనేందుకు కుంగిన రెండు పిల్లర్లకు వెంటనే రిపేర్లు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా తమ్మిడి హట్టి వద్ద మంత్రుల హడావుడి చూస్తే కాంగ్రెస్ సర్కార్‌కు పని తక్కువ ప్రచారమెక్కువ అన్నట్టు ఉన్నదని విమర్శించారు. ఒప్పందం నిజమైతే అప్పుడేం చేశారు?
ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కోసం తమ్మిడిహట్టి వద్ద మహారాష్ట్రతో 150 మీటర్ల ఎత్తులో నిర్మాణానికి ఒప్పందం జరిగిందని మంత్రి

మిగతా 2లో

# ప్రతి శనివారం ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి

- వారి సమస్యల పరిష్కారానికి సంకల్పం
- ప్రజా ప్రతినిధుల్లో అసంతృప్తిని గుర్తించి నిర్ణయం
- తొలుత మంత్రులు ఉత్తమ్, తుమ్మల, సీతక్క,
- వివేక్, సలహాదారులతో సమావేశమైన రేవంత్

మిగతా 2లో



హైదరాబాద్, **నవతరం**
ఇకనుంచి ప్రతి శనివారం ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా, ముఖాముఖి భేటీ కానున్నారు. వారి సమస్యలను పరిష్కరించనున్నారు. శనివారం నుంచే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్చార్డీ)లో ప్రత్యేకంగా నిర్మించిన క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆయన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, కార్మిక శాఖ మంత్రి జి.వివేక్, న్యూఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి జితేందర్

- మిగతా 2లో

# 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు



# తమ్మిడిహట్టి వద్ద కేవలం 2వేల క్యూసెక్కులే : హరీశ్‌రావు

(మొదటి పేజీ (తరువాయి)

వివేక్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ఒప్పందం నిజమే అయితే ఉమ్మడి రాష్ట్రంలో ఏడున్నరేండ్లు అధికారంలో ఉండి కూడా తట్టెడు మట్టి ఎందుకు

తీయలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. అప్పుడు చేయలేదు, మరి అధికారంలోకి వచ్చి రెండున్నేరేండ్లుగా ఎందుకు పనులు చేయలేదని, 30 నెలలుగా కాంగ్రెస్ పార్టీని ఎవరు ఆపారని నిలదీశారు. తమతో ఒప్పందం లేకుండా ఏకపక్షంగా పనులు చేస్తున్నారని, మీరు ఏ పనిచేసినా అంతా వృథా అవుతుందని ఆ రోజు మహారాష్ట్ర సీఎం పృథ్వీరాజ్ చవాన్ అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి రాసిన లేఖలో స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ఉన్నప్పుడే అగ్రిమెంట్ అయి ఉంటే తమ్మిడిహట్టి వద్ద పనులు ప్రారంభించకుండా.. తోక

పనులను చేవెళ్ల వద్ద ఎందుకు ప్రారంభించారని ప్రశ్నించారు.

బ్యారేజ్ కట్టడానికి మహారాష్ట్రను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఒప్పించాలని ఇటీవల సీఎం అంటడు.. 150 మీటర్లకు అప్పుడే అగ్రిమెంట్ జరిగిందని మంత్రి వివేక్ అంటడు.. ఒకవేళ అగ్రిమెంట్ జరిగి ఉంటే మళ్లీ ఒప్పించడం ఎందుకని నిలదీశారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు 2024-25 బడ్జెట్లో రూ.2కోట్లు, 2025లో రూ.30 కోట్లు, ఈ ఏడాది రూ.50కోట్లు మొత్తం 82కోట్లతో ప్రాజెక్టు పూర్తవుతుందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్‌లో సరిపడా నిధులు ఎందుకు కేటాయించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ, మహారాష్ట్ర, ఏపీలో మూడు చోట్లా కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే ప్రాణహిత-చేవెళ్లను కట్టకుండా సమయం వృథా చేశారని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి రెచ్చగొట్టే తీరుతో కిషన్‌రెడ్డికి బహిరంగ లేఖ రాస్తే మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తుందా అని ప్రశ్నించారు. 2014లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే కేసీఆర్ నాయకత్వంలో నీటి పారుదల శాఖ మంత్రిగా తాను, అధికారులు మహారాష్ట్ర సీఎంను ఒప్పించామని గుర్తుచేశారు.

కేసీఆర్‌కు ఎక్కడ పేరు వస్తుందనే అకసుతోనే పనులు నిలుపుదల

కేసీఆర్‌కు మంచి పేరొస్తుందననే అక్కసుతోనే కాంగ్రెస్ ప్రభుత్వం బరాజ్‌కు మరమ్మతులు చేయడం లేదని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఈ మండుటెండల్లో ఈ నిమిషానికి మేడిగడ్డ వద్ద 6,400 క్యూసెకుల నీళ్లు కిందకి వెళ్తున్నాయని, కానీ తమ్మిడిహట్టి వద్ద కేవలం 2వేల క్యూసెకులు మాత్రమే పోతున్నాయని తెలిపారు. కటిక చీకట్లో కారు దీపం లాంటిది కాళేశ్వరం ప్రాజెక్టు అని ఎంత కరువొచ్చినా నదిలో నీళ్లు ప్రవహించే స్థలం మేడిగడ్డ అని కేసీఆర్ ముందుచూపుతో తెలంగాణ తాగు, సాగునీటి అవసరాల కోసం ఇంజనీర్లతో చర్చించి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని వివరించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, మాజీ ఎంపీపీలు మాణిక్యారెడ్డి, బాలమల్లు, నాయకులు పూజల వెంకటేశ్వరావు, కాముని శ్రీనివాస్, సోమిరెడ్డి, కోలా రమేశ్ తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ వార్తలు

కాంగ్రెస్ డీఎన్ఎలోనే కరప్షన్

కనీసం సర్వే లేకుండా మొబిలైజేషన్ అడ్వాన్స్ కింద రూ.2,300 కోట్ల బిల్లులు ఎత్తుకున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని హరీశ్‌రావు మండిపడ్డారు. కరప్షన్ అనేది కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉన్నదని, కాంగ్రెస్ హయాంలో ప్రాణహిత-చేవెళ్ల పనులు, భూసేకరణకు రూ.3,780 కోట్లు ఖర్చు చేస్తే, మొన్న రేవంత్‌రెడ్డి మాత్రం రూ.11వేల కోట్లని పచ్చి అబద్ధం చెబుతున్నారని నిప్పులు చెరిగారు. నాడు వైఎస్ ప్రాణహిత- చేవెళ్లకు శంకుస్థాపన చేస్తే అది జలయజ్ఞం కాదు, ధనయజ్ఞం అని విమర్శించిన రేవంత్‌రెడ్డి, ఈరోజు అదే ప్రాజెక్టు గురించి గొప్పగా మాట్లాడుతూ ఊసరవెల్లి రంగులు మార్చినట్టు తన నైజాన్ని మార్చుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు



హైదరాబాద్,మే9 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేంచే విద్యాశాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విద్యా వారోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ ఈ నెల 11 న ఎల్ బి స్టేడియం లో నిర్వహించనున్న విద్యావారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు బారి సంఖ్యలో హాజరయ్యేలా కలెక్టర్లు చొరవతీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను , రోజువారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించిన పురోగతి, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు, జనాభా స్వీయ గణన కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా , కళాశాల విద్యా శాఖ కమిషనర్ దేవసేన, పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ , పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కడపలో 'సర్కిల్' రచ్చ!

కడప/అమరావతి, మే 9 కడప నగరంలోని అల్మాస్‌పేట సర్కిల్ పేరు మార్పు వివాదానికి దారితీసింది. ఎన్నో ఏళ్ల నుంచి అల్మాస్‌పేట సర్కిల్‌గా పిలుచుకుంటున్న ఈ ప్రాంతానికి టిప్పుసుల్తాన్ సర్కిల్‌గా నామకరణం చేయాలని ఓ వర్గం డిమాండ్ చేస్తోంది. ఈ సర్కిల్ పక్కనే ఉన్న ఆంజనేయస్వామి గుడి వద్ద 31 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. హనుమజ్జయంతి సందర్భంగా 12న విగ్రహ ప్రతిష్ఠ చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో హనుమాన్ సర్కిల్ అని రాయడం వివాదానికి కారణమైంది. శనివారం ఉదయం 9.30 గంటలకు ఇరువర్గాలు పోటాపోటీగా ఆందోళనలు ప్రారంభించాయి. మాజీ ఎమ్మెల్సీ పుత్తా న రసింహారెడ్డి, టీడీపీ కడప పార్లమెంట్ అధ్యక్షుడు భూపేశ్‌రెడ్డి, మైనార్టీ నేత ముక్తియార్ ఇరువర్గాల మధ్య చర్చలు జరిపారు. టిప్పుసుల్తాన్ బదులు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేరు పెట్టాలని, లేకుంటే అల్మాస్‌పేటగానే కొనసాగించాలని ఓ వర్గం డిమాండ్ చేసింది. అయితే టిప్పుసుల్తాన్ పేరు ఉంచాలని మరో వర్గం పట్టుబట్టింది. చర్చలు జరుగుతుండగానే మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఇరు వర్గాలు రాళ్లతో దాడికి తెగబడ్డాయి. ఈ దాడిలో తాలుకా సీఐ నరసింహరాజు తలకు గాయం కావడంతో కుప్పకూలిపోయారు. మరికొందరికి కూడా గాయాలయ్యాయి. దీంతో ఇన్‌చార్జి డీఎస్పీ బాలస్వామిరెడ్డి, పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టి, అక్కడి ఫ్లెక్సీలను తొలగించి 144 సెక్షన్ విధించారు. దాడులకు దిగిన అరాచకశక్తులపై చర్యలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కోరారు

# ఇకనుంచి ప్రతి శనివారం ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి



రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డితో విడివిడిగా సమావేశమయ్యారు. నిజానికి, మండల స్థాయిలో తహసీల్దార్ లేదా ఎంపీడీవో, డివిజన్ స్థాయిలో ఆర్డీవో లేదా డివిజనల్ పంచాయతీ అధికారులు, జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీల ద్వారా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు పలు సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. నిధులతోపాటు కీలక ప్రాజెక్టుల విషయంలో సీఎంకు నివేదిస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావు. కీలక పనులు చేపట్టాలంటే ప్రభుత్వం పరిపాలనపరమైన అనుమతి ఇవ్వాలి. దీనికంటే ముందు క్యాబినెట్ ఆమోదించాలి. కీలక సమస్యలు గట్టెక్కాలంటే సీఎంను కలిస్తేనే సాధ్యమవుతుంది. అయితే, ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డిని కలవడం కనాకష్టంగా మారిందని, నియోజకవర్గంలో సమస్యలు చెప్పుకోవడానికి వీలు చిక్కడం లేదని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లోలోపల మదనపడుతున్నారు.

శాఖలో ఏ సమస్యలున్నా సీఎంను కలిసి నివేదించుకోవడానికి అవకాశం లేకుండాపోయిందని అమాత్యులు కూడా పెదవి విరుస్తున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి ఇకనుంచి ప్రతి శనివారం ప్రజా ప్రతినిధులతో భేటీ కావాలని నిర్ణయించుకున్నారు. కొత్తగా క్యాంపు కార్యాలయం అందుబాటులోకి రావడంతో ప్రజా ప్రతినిధులకు ఒకరోజు ప్రత్యేకంగా కేటాయించాలని నిశ్చయించారు. ఎన్ని సమీక్షలు ఉన్నప్పటికీ ముఖాముఖి భేటీ అయి.. వారి సమస్యలను పరిష్కరించాలని భావిస్తున్నారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్లస్ మార్కులే పడిన విషయం తెలిసిందే. ప్రజా ప్రతినిధుల్లో సానుకూలత సాధనకు సీఎం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నిరంతరం ప్రజలతో మమేకమయ్యే ప్రజా ప్రతినిధులను కలిస్తే.. ఆయా ప్రాంతాల ప్రజలు ఎదుర్కొనే సమస్యలను నేరుగా తెలుసుకునే వెసులుబాటు కలుగుతుందని సీఎం భావన. దాంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది

# ఐదు రోజుల ఉత్కంఠకు తెర



చెన్నై, మే 9 క్షణక్షణం ఉత్కంఠ రేపుతూ, ఎప్పటికప్పుడు కీలక మలుపులు తిరుగుతూ, వ్యూహాలు, ప్రతివ్యూహాలతో ఐదు రోజులుగా వేడెక్కిన తమిళ రాజకీయం ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. 'విజయ్ అను నేను..' అంటూ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) అధినేత ప్రమాణ స్వీకారం చేసేందుకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం ఉదయం పది గంటలకు ఆయనతో గవర్నర్ ప్రమాణం చేయించనున్నారు. దశాబ్దాల తర్వాత తొలి ద్రవిడేతర ముఖ్యమంత్రిగా జోసెఫ్ విజయ్ తమిళనాట రికార్డు సృష్టించనున్నారు. వీసీకే, ఐయూఎంఎల్ ఇచ్చిన మద్దతుతో తమిళనాడులో టీవీకే తనకు అవసరమైన మ్యాజిక్ నంబరును శనివారం సాధించింది. ఇప్పటికే కాంగ్రెస్, వామపక్షాల మద్దతును విజయ్ సంపాదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటు కోసం నానా తంటాలు పడిన ఆ పార్టీ కథ చివరికి శనివారం సుఖాంతమైంది. వీసీకే, ఐయూఎంఎల్ మద్దతుతో టీవీకే సంఖ్యా బలం 120కు చేరుకుంది. తమిళనాడు అసెంబ్లీలో మ్యాజిక్ నంబరు 118.

దీంతో తమకు తగిన మెజారిటీ ఉన్నందున ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని విజయ్ చేసిన వినతిని గవర్నర్ ఆమోదించారు. మెజారిటీకి అవసరమైన సంఖ్యాబలాన్ని వివరించకుండా ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించలేనని తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ఇప్పటికే మూడుసార్లు తేల్చి చెప్పారు. శనివారం ఉదయం 11 గంటలకు తమ నిర్ణయం ప్రకటిస్తామని చెప్పిన వీసీకే అధినేత తిరుమావళవన్ నుంచి చాలాసేపటివరకు ఏ స్పందనా లేదు. ఈ లోపు వీసీకే ప్రధాన కార్యాలయం వద్ద భారీగా కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు మోహరించారు. అందరిలో ఉత్కంఠ! ఐదు రోజుల హైడ్రామాకు శనివారమైనా తెర పడుతుందో లేదోనని సందిగ్ధత. ఇంతలో.. గవర్నర్ సాయంత్రం 7.10 గంటలకు కేరళ వెళుతున్నారన్న వార్త మరింత ఉద్విగ్నతకు కారణమైంది. ఆదివారంతో తమిళనాడు 16వ అసెంబ్లీ కాలం వ్యవధి ముగియనున్నందున ఏం జరుగుతుందోన్న టెన్షన్ క్షణక్షణానికి పెరుగుతూ పోయింది. ఇంతలో.. వీసీకే నేతలు మరో ప్రకటన చేస్తూ.. సాయంత్రం 4 గంటలకు తమ నిర్ణయం చెబుతామన్నారు. చెప్పినదానికి ఐదు నిమిషాల ముందే వీసీకే ప్రతినిధులు... టీవీకే నేత ఆదవ అర్జునకు మద్దతు లేఖ అందించారు. బేషరతుగా టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ఇస్తున్నట్లు గవర్నర్‌కు రాసిన లేఖను వారికి ఇచ్చారు. ఇది జరిగిన కొద్దిసేపటికే ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్(ఐయూఎంఎల్) కూడా టీవీకే ప్రభుత్వానికి బేషరతు మద్దతు ఇస్తున్నట్లు గవర్నర్‌కు లేఖ రాసింది. ఆ లేఖను టీవీకే నేతలు కేఏ సెంగోట్టయ్యన్, అరుణ్‌రాజ్‌కు అందించింది. ఆ వెంటనే విజయ్ గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. విజయ్ వినతి మేరకు సాయంత్రం 5.45 గంటలకు గవర్నర్‌ను కలవాలని లోక్‌భవన్ నుంచి ఆహ్వానం వచ్చింది. విజయ్ బృందం, సీపీఎం నేత షణ్ముగం తదితరులు లోక్‌భవన్‌కు బయలుదేరారు. కానీ ఇంతలోనే గవర్నర్ అపాయింట్‌మెంట్ రద్దయిందని లోక్‌భవన్ నుంచి ఫోన్ రావడంతో మార్గమధ్యలోనే వారు ఆగిపోయారు.

ఈ లోపు గవర్నర్ కేరళ వెళ్తున్నట్లు లోక్‌భవన్ వర్గాలు మీడియాకు చెప్పాయి. దాంతో మళ్లీ ఉత్కంఠ మొదలైంది. టీవీకేకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలు గవర్నర్ తీరును తీవ్రంగా ఖండించాయి. అయితే 6.30 గంటలకు తనను కలవాలంటూ గవర్నర్ కార్యాలయం నుంచి 6.10 గంటలకు విజయ్‌కు ఆహ్వానం అందింది. దాంతో హడావుడిగా బయలుదేరిన విజయ్..6.35 గంటలకు లోక్‌భవన్ లోపలికి వెళ్లారు. గవర్నర్‌తో 1.45 నిమిషాల పాటు జరిగిన సమావేశంలో విజయ్, టీవీకే నేతలతో పాటు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, వీసీకే, ఐయూఎంఎల్ పార్టీల నేతలు కూడా పాల్గొన్నారు. విజయ్ తనకు మద్దతుగా పార్టీలు ఇచ్చిన లేఖలను గవర్నర్‌కు అందించారు. వాటిని పరిశీలించిన గవర్నర్.. వెంటనే ఉత్తర్వులు సిద్ధం చేయించి, ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌ను ఆహ్వానించారు.

# వైద్య పరికరాల కొనుగోలు వ్యవహారంపై మంత్రి సత్య ఆదేశం

అమరావతి, మే 9 ఆరోగ్య శాఖలో వైద్య పరికరాల కొనుగోలులో జరిగిన అక్రమాల గురించి 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనాలపై మంత్రి సత్యకుమార్ స్పందించారు. మెడికల్ కార్పొరేషన్ (ఏపీఎంఎస్ఐడీసీ)లో పరికరాల కొనుగోలు వ్యవహారంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆరోగ్య శాఖ సెక్రటరీ సౌరబ్ గౌర్‌ను లిఖితపూర్వకంగా ఆదేశించారు. అవసరం లేకపోయినా ఎక్కువ ధరలకు వైద్య పరికరాలను కొనుగోలు చేస్తున్నారని, కొంతమంది సరఫరాదారులకు అనుగుణంగా సాంకేతిక ప్రమాణాలు రూపొందిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. డిస్ క్వాలిఫై అయిన కంపెనీలకు తిరిగి అవకాశాలు ఇస్తున్నట్లు వస్తున్న ఆరోపణలపై వెంటనే సమగ్ర నివేదికను సమర్పించాలని కార్యదర్శిని ఆదేశించారు. భవిష్యత్తులో ఆరోపణలకు తావులేకుండా నియమ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా వైద్య పరికరాల కొనుగోలు జరపాలని మంత్రి ఆదేశించారు.

**నా పాత్ర లేదు: ఈడీ**

'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన వార్తా కథనాల నేపథ్యంలో మెడికల్ కార్పొరేషన్ (ఏపీఎంఎ?సఐడీసీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణమోహన్ శనివారం మంత్రిని కలిసి వివరణ ఇచ్చారు. వైద్య పరికరాల కొనుగోలుకు సంబంధించిన సాంకేతిక ప్రమాణాల నిర్ధారణలో తనకు ఎలాంటి పాత్ర లేదని, కేవలం రెండు సందర్భాల్లో సాంకేతిక ప్రమాణాలను పునఃపరిశీలించాలని సూచించానని మంత్రికి తెలిపారు. డెంటల్ పేషెంట్ కుర్చీలకు సంబంధించి ఒక కంపెనీ పేరుతో వారి ప్రమాణాలను వైద్యులు సూచించగా, అవి నిబంధనలకు విరుద్ధం కనుక పునఃపరిశీలించాలని సూచించానని వివరించారు. అలాగే 16 స్లైస్‌తో కూడిన సిటీ స్కాన్ కొనుగోలుకు వైద్యులు సూచించగా, అలాంటి పరికరాల కొనుగోలు, సరఫరా తగ్గిన నేపథ్యంలో పునఃపరిశీలించాలని మాత్రమే సూచించానని, తాను అక్రమాలకు పాల్పడలేదని వివరణ ఇచ్చారు.

# మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్ సుద్దపూసేం కాదు..

అయినా 17ఏండ్ల బాలికకు కేంద్ర మంత్రి కొడుకు భయపడతాడా? ఎవరైనా నమ్ముతారా?' అంటూ ప్రశ్నించారు.తెలంగాణ వార్తలుఅనేక కేసులు, లైంగిక ఆరోపణలున్న కొడుకును కేంద్ర మంత్రి వెనుకేసుకురావడంలో అంతర్యమేమిటని నిలదీశారు. శనివారం తెలంగాణ భవన్‌లో ప్రవీణ్‌కుమార్ విలేకరులతో మాట్లాడారు. 15 రోజుల నుంచి తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆందోళన వ్యక్తంచేశారు. మొన్న జూబ్లీహిల్స్ ఏరియాలో రిటైర్డ్ ఐపీఎస్ భార్యను హతమార్చిన నిందితులు, కరీంనగర్ పీఎంజే గోల్డ్‌షాపులో దోపిడీ దొంగలను ఇంతవరకు పట్టుకోకపో వడం.. మల్కాజిగిరి మహిళా ఏసీపీని 40మంది ఆకతాయిలు వేధించడం చూస్తే రాష్ట్రంలోని గాడి తప్పిన లా అండ్ ఆర్డర్‌కు అద్దంపడుతున్నదని మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో బండి సంజయ్ కొడుకు భగీరథ్ కొడుకు లీలలు బయటకు రావడం కలంకలం రేపిందన్నారు. ఆయనపై మైనర్ బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ ఠాణాలో పోక్సో కేసు నమోదైందని తెలిపారు. అక్కడ కేసు నమోదైన వెంటనే భగీరథ్ ఫిర్యాదు మేరకు బాలికపై కరీంనగర్ టౌటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం విడ్డూరంగా ఉన్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

**బండి కొడుక్కో న్యాయం.. బాలికకో న్యాయమా?**

పేట్‌బషీరాబాద్ స్టేషన్‌కు వెళ్లిన బాలిక తల్లిదండ్రులను పోలీసులు ఎనిమిది గంటలు పోలీస్‌స్టేషన్‌లో కూర్చోబెట్టడం శోచనీయమని ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బండి సంజయ్ ఒత్తిడితోనే కరీంనగర్ పోలీసులు ఎఫ్ఐఆర్ రికార్డు చేశారని ఆరోపించారు. అంటే బాలిక తల్లిదండ్రులకు ఓ న్యాయం? బండి కొడుక్కు ఇంకో న్యాయం? బోధన్ మాజీ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే షకీల్ కొడుక్కి మరో న్యాయమా? అని ప్రశ్నించారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు బీఎన్ఎస్-183 కింద మైనర్ తల్లి స్టేట్‌మెంట్ ఎందుకు రికార్డు చేయలేదు? రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డికి అవినాభావ సంబంధం ఉన్నదనే విస్మరించరా? అని పోలీసులను నిలదీశారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

**సిఎం చేతిలో హోం ఉన్నా సమీక్షలు లేవు**

**చట్టం ఎవరికైనా ఒక్కటిగానే ఉండాలి**

**బండి భగీరథ్ కేసు నేపథ్యంలో సబిత వ్యాఖ్యలు**

హైదరాబాద్,మే9 కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదైనట్లు వార్తలు వచ్చిన విషయంపై మాజీహోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. 17 సంవత్సరాల బాలికకు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ఆల్కహాల్ తాగించి అత్యాచారం చేయించడంతో పేట్‌బషీరాబాద్‌లో కేసు నమోదైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ.. ఒకప్పుడు తెలంగాణ పోలీస్ అంటే దేశంలో మొదటి స్థానంలో దక్షిణాది రాష్ట్రాల్లో కూడా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అలాంటి పోలీసులు ఈ రోజు దేశంలోనే వెనకడుగు వేస్తున్న రాష్ట్రంలో తెలంగాన ఉందంటే బాధ అనిపిస్తుంది. ఆందోళన కూడా కనిపిస్తుంది.. ప్రభుత్వాలు మారుతుంటాయి. దాంతోపాటు ప్రాధాన్యాతలు కూడా మారుతాయి. కానీ ప్రాథమిక బాధ్యత అయిన శాంతిభద్రతలు విస్మరిస్తే రాష్ట్రమే అధోగతి పాలవుతుందని అనడానికి ఈ రెండున్నర సంవత్సరాలు ఉదాహరణన్నారు.. మన రాష్ట్రంలో శాంతి భద్రతలు అనగానే రాజకీయ వేధింపులు, ప్రతిపక్షంలో ఉన్నవారిని ట్రాప్ చేయడం తప్పితే ఏం జరగుతుంది రాష్ట్రంలో అనేదానిపై రివ్యూ చేసుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. తెలంగాణ సాధిం చుకున్నమంటే ఏదో భౌగోళికంగా సాధిం కున్నది కాదు. ప్రశాంతమైన వాతావరణం ఉండాలి.. పెట్టుబడులు వెల్లువలా రావాలి. ఈ రాష్ట్రంలో ఉన్న యువత అందరికీ ఉపాధి దొరకాలినే ఆలోచనతో ఈ రాష్ట్రాన్ని సాధించుకున్నం అని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాల్సిన ప్రభుత్వానికి ఉందని విజ్ఞప్తి చేస్తున్నా. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా హోంమంత్రి దగ్గరకు పరెగెత్తేవాళ్లు. రాష్ట్రంలో హోంమంత్రి లేరు. ఎందుకంటే ముఖ్యమంత్రే హోం మంత్రి. కానీ ఒక్కోసారి ఆ బాధ్యతను విస్మరిం చాలరేమో అనిపిస్తుంటుంది. ఎప్పుడు వెళ్లినా ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంట్రల్‌లో సమీక్ష చేస్తున్నారని ఎప్పుడూ వింటుంటాం. ఏం సమీక్ష చేస్తున్నారని.. అనుకుంటే ఒక హోంశాఖ తప్ప మిగితా అన్ని సమీక్షలు జరుగుతంటాయి. కానీ కమాండ్ కంట్రోల్‌లో కూర్చొని హోంశాఖను సమీక్షించాలన్న ఆలోచన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి లేదని చెప్పుకోవాల్సి రావడం బాధాకరమైన విషయమన్నారు. కేంద్రమంత్రి కొడుకా.. వేరే వ్యక్తి కొడుకా అని కాదు.. తప్పు చేసినప్పుడు సామాన్యుడికి ఏ చట్టం ఉంటుందో ఆయనకు కూడా అదేచట్టం ఉండాలే. ఎవరైతే కంప్లైయింట్ ఇచ్చారో దాన్ని రిసీవ్ చేసుకోవాలె.



కచ్చితంగా పోక్సో కేసు పెట్టాల్సిందే. ఎందుకంటే రిపోర్ట్ తీసుకుంటే ఆ అమ్మాయి 17 ఏండ్లు అని విన్నా. కాబట్టి పెట్టాల్సిందే.

కేసు రిజిస్టర్ చేయాల్సిందే. చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందని సబిత అన్నారు.

## బిజెపి దాడికి నిరసనగా బంద్

**బిఆర్ఎస్ పిలుపుతో స్వచ్ఛందంగా మద్దతు**

కరీంనగర్,మే9 ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై బీజేపీ దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ ఇచ్చిన బంద్ కొనసాగుతోంది. నగరంలోని వ్యాపార, వాణిజ్య సంఘాలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించాయి. బంద్ నేపథ్యంలో రోడ్లపైకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్క అరెస్టు చేసి టీటీసీకి తరలించారు. శనివారం ఉదయం నుంచే గంగుల కమలాకర్ ఇంటి వద్ద మోహరించిన పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాజీ మేయర్ రవీందర్ సింగ్, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తదితరులను అరెస్టు చేశారు. మరోవైపు కరీంనగర్‌లో నిర్వహిస్తున్న బంద్‌లో పాల్గొనేందుకు గంగాధర మండలం బూరుగుపల్లి నుంచి బయల్దేరిన చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను మార్గమధ్యలో పోలీసులు అడ్డుకున్నారు. ఆయన్ను అదుపులోకి తీసుకుని బూరుగుపల్లిలోని నివాసానికి తరలించి హౌస్ అరెస్టు చేశారు. ఇక కరీంనగర్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. నగరంలో వ్యాపార వాణిజ్య సంఘాలు సచ్చంధంగా గా బందును పాటిస్తున్నాయి నగరంలోని అనేక ప్రాంతాల్లో వ్యాపార వాణిజ్యాలని మూసి ఉన్నాయి మరోవైపు పోలీసులు రోడ్లపైకి వస్తున్న టిఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులకు కొనసాగిస్తున్నారు

## నేడు ప్రధాని మోడీ రాక

**నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు**

హైదరాబాద్,మే9: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించ నున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు.ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, ముఫ్తీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు

## బండి తనయుడు భగీరథ్‌పై ఫోక్సో కేసు

**మైనార్ బాలికపై అత్యాచరం జరిపినట్లు ఫిర్యాదు**

హైదరాబాద్,మే9:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ భారతీయ జనతా పార్టీ కీలక నేత బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయినట్లు సమాచారం. ఒక 17 ఏళ్ల బాలికకు బలవంతంగా మద్యం తాగించి, హైదరాబాద్‌లోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వేధింపుల కారణంగా బాధితురాలు రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. చివరికి గత అర్ధరాత్రి ఆమె పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే, మొదట్లో బండి భగీరథ్‌పై కేసు నమోదు చేసేందుకు పోలీసులు వెనుకాడటంతో పోలీస్ స్టేషన్ వద్ద సుమారు ఆరు గంటల పాటు హైడ్రామా చోటుచేసుకుంది. ఆ తర్వాత బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసు అనంతరం బండి సంజయ్ కొడుకు భగీరాథ్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాడు.

## బెంగాల్ ప్రజలకు మోడీ సాష్టాంగ ప్రణామం

**అశేషంగా హాజరైన ప్రజలకు అభివాదం**



కోల్‌కతా,మే9:పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రజలకు సాష్టాంగ వందనం చేశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. భారీ సంఖ్యలో హాజరైన ప్రజలను చూసిన ప్రధాని మోదీ ముందుగా చేతులు ఊపుతూ అభివాదం చేశారు. అనంతరం మోకాళ్లపై కూర్చుని, చేతులు జోడించి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ చరిత్రలో బీజేపీ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. తమకు మద్దతుగా నిలిచిన ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విధంగా తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు హాజరయ్యారు. దాదాపు పదిహేనేళ్లు పశ్చిమ బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీ తాజా ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. గతంలో తృణమూల్ కాంగ్రెస్‌లో ఉన్న సువేందు అధికారి, ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నేతగా ఎదిగారు. బెంగాల్‌లో బీజేపీ విజయంలో కీలక పాత్ర పోషించి ఏకంగా ముఖ్యమంత్రి అయిపోయారు.

## ప్రధాని మోడీ ఆత్మీయ పరామర్శ

**97 ఏళ్ల మఖన్‌లాల్ సర్కార్‌కు పాదిభివందనం**



కోల్‌కతా,మే9:పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పశ్చిమ బెంగాల్ కొత్త ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వేదికపై 97 ఏళ్ల వృద్ధుడు మాఖన్ లాల్ సర్కార్ పాదాలకు మోదీ నమస్కరించడం చర్చనీయాంశంగా మారింది. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వేదికపై మాఖన్ లాల్ సర్కార్‌ను సన్మానించి, కౌగలించుకున్న ప్రధాని, అనంతరం ఆయన కాళ్లకు నమస్కరిం చారు. బెంగాల్‌లోని సిలిగురికి చెందిన మాఖన్ లాల్ సర్కార్ బీజేపీ సీనియర్ నాయకుడు. ఆయన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడైన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి సన్నిహితుడిగా మెలిగారు. ఆయనకు సహాయకుడిగా పని చేశారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణానంతరం జరిగిన అంతిమ యాత్రలో కూడా మాఖన్ లాల్ పాల్గొన్నారని బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య తెలిపారు. కాంగ్రెస్ పాలన సమయంలో దేశభక్తి గీతం పాడినందుకు ఢిల్లీ పోలీసులు మాఖన్ లాల్ సర్కార్‌ను అరెస్టు చేసిన సంఘటనను కూడా బీజేపీ నేతలు గుర్తు చేసుకున్నారు. కోర్టులో క్షమాపణ చెప్పడానికి కూడా మాఖన్ లాల్ నిరాకరించారట. కోర్టులో కూడా అదే పాటను మళ్లీ పాడారట. దీంతో న్యాయమూర్తి.. మాఖన్ లాల్ తిరుగు ప్రయాణ ఖర్చులకు అవసరమైన వంద రూపాయలు ఇవ్వాలని ఆదేశించారట

. బెంగాల్‌లో తొలిసారి బీజేపీ అధికారంలోకి రావడంతో ఆ సీనియర్ నాయకుడికి బీజేపీ నేతలు తగిన గౌరవం కల్పించారు.

## అతిపెద్ద పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నాం

**పార్లమెంటులో ప్రమోద్ మహాజన్ ఛతురోక్తులు**

న్యూఢిల్లీ,మే9 భారత రాజకీయాలపై దివంగత భాజపా నేత ప్రమోద్ మహాజన్ గతంలో ఓసారి పార్లమెంటులో చేసిన ప్రసంగం ప్రస్తుతం వైరల్‌గా మారింది. వాజ్‌పేయ్ 13 రోజుల పాలన అనంతరం మెజార్టీ నిరూపిచుకోవడంలో విఫలం కావడంతో విపక్షంలో కూర్చుకున్నారు. 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా నాటి భాజపా నేత ప్రమోద్ మహాజన్ ప్రసంగిస్తూ సంకీర్ణ రాజకీయాల్లో వైరుధ్యాల గురించి తనదైన శైలిలో వివరించారు. ఈ క్రమంలో గతంలో పార్లమెంటరీ బృందం చైనా పర్యటన విషయాలను ఉదహరించారు. భారత ప్రజాస్వామ్యం ఎలా పనిచేస్తుందనే విషయాన్ని తెలుసుకునేందుకు చైనా ప్రతినిధులు ఆసక్తి చూపించారని.. వారికి ఆ విషయాలను ప్రమోద్ వివరించిన తీరు సభలో హాస్యం పండించింది. నేను ప్రమోద్ మహాజన్. లోక్‌సభ సభ్యుడిని. అతిపెద్ద రాజకీయ పార్టీకి చెందిన నేతను. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నాను. కాంగ్రెస్ ఎంపీ శ్రీబల్లవ్ పాణిగ్రహీని చూపిస్తూ.. ఆయన రెండో అతిపెద్ద పార్టీకి చెందినవారు. ప్రభుత్వం బయట ఉన్నప్పటికీ.. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారు. సీపీఎం నేత ఎంఏ బేబీని పరిచయం చేస్తూ.. ఆయన మూడో అతిపెద్ద పార్టీకి చెందినవారు. కూటమిలో ఉన్నారు కానీ ప్రభుత్వంలో లేరు. చివరగా.. రమాకాంత్ ఖలాప్ (నాడు మహారాష్ట్రవాదీ గోమంతక్ పార్టీ నేత). ఆ పార్టీకి చెందిన ఒకే ఒక సభ్యుడు. కానీ, ప్రభుత్వంలో ఉన్నారు‘ అని ప్రమోద్ మహాజన్ వివరించడంతో సభలో నవ్వులు విరిశాయి. 1996 లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద రాజకీయ పార్టీగా భాజపా అవతరించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ రాలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు నాటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఆహ్వానించడంతో వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ప్రాంతీయ పార్టీల మద్దతు లభిస్తుందని ఆయన భావించినప్పటికీ.. వారు తోడుగా నిలవకపోవడంతో ప్రభుత్వం కూలిపోయింది. దీంతో 13 రోజులకే వాజ్‌పేయీ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత భాజపా, కాంగ్రెస్ మినహా మిగతా పార్టీలు యునైటెడ్ ఫ్రంట్‌గా ఏర్పాటవగా దేవెగౌడ ప్రధాని అయ్యారు. ఆ సమయంలో కాంగ్రెస్ ఈ ప్రభుత్వానికి వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది.

## తమిళనాట కొనసాగుతున్న సందిగ్ధత

***విజయ్ తీరుపై డిఎంకె ఆగ్రహం***

చెన్నై,మే9( తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది.రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాలని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందేనన్నారు. ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులుపడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోంద న్నారు.

అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతాయన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

## ఎక్స్ బయోను అప్‌డేట్ చేసిన మమత

***మాజీ సిఎంగా పేరు మర్చుకున్న దీదీ***




కోల్‌కతా,మే9 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమతా బెనర్జీ.. ఎట్టకేలకు తన పరాజయాన్ని అంగీకరించారు. రాష్ట్రంలో భాజపా సర్కారు కొలువుదీరిన నేపథ్యంలో.. ఆమె తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమత ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సీఎం పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించారు. ఆ తర్వాత మే 7వ తేదీతో అసెంబ్లీ గడువు పూర్తైన నేపథ్యంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి దానిని రద్దు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. నేడు రాష్ట్ర సీఎంగా భాజపా (నేత సువేందు అధికారి ప్రమాణం చేశారు. దీంతో దీదీ తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. 'అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక ఛైర్‌పర్సన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి (15, 16, 17వ విధానసభ)' అని మార్చుకున్నారు. అంతకుముందు 'పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి' అని మాత్రమే ఉండేది.

# శరవేగంగా ఇరుముడి చిత్ర నిర్మాణం




మాస్ మహారాజ రవితేజ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఇరుముడి ప్రస్తుతం టాలీవుడ్‌లో మంచి హైప్‌ను క్రియేట్ చేస్తోంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మొదటి అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా డివోషనల్ టచ్‌తో పాటు ఎమోషనల్ డ్రామాను కలగలిపిన కథాంశంతో ఈ సినిమా రాబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ గత చిత్రాలకు భిన్నంగా ఓ పవర్‌ఫుల్ మరియు భావోద్వేగభరిత పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు బలమైన భావోద్వేగాలు కూడా సినిమాలో ప్రధాన ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, తాజాగా లభించిన సమాచారం ప్రకారం చిత్రీకరణ దాదాపు చివరి దశకు చేరుకుందని తెలుస్తోంది. ఇంకా సుమారు నెల రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో మేకర్స్ ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో పనులు పూర్తి చేసే దిశగా ముందుకెళు_న్నారని తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతాన్ని జీవి ప్రకాష్ కుమార్ అందిస్తున్నారు. ఇప్పటికే పలువురు భిన్నమైన ప్రాజెక్టులతో తన మార్క్ చూపించిన జీవి ప్రకాష్.. 'ఇరుముడి' కోసం కూడా ప్రత్యేకమైన మ్యూజిక్ వర్క్ చేస్తున్నారని సమాచారం.




# రౌడీ జనార్ధన్ నుంచి ప్రత్యేక పోస్టర్ విడుదల


టాలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్ర యూనిట్ అదిరిపోయే కానుక అందించింది. యువ దర్శకుడు రవికిరణ్ కోల దర్శకత్వంలో విజయ్ నటిస్తున్న తాజా చిత్రం 'రౌడీ జనార్ధన్. వరుస సినిమాలతో, విభిన్నమైన కథలతో ప్రేక్షకుల ముందుకువస్తున్నారు నటుడు విజయ్ దేవరకొండ. ప్రస్తుతం రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఆయన నటిస్తోన్న చిత్రం 'రౌడీ జనార్దన్'. విజయ్ పుట్టినరోజు సందర్భంగా టీమ్ ప్రత్యేక పోస్టర్ పంచుకుంది. ఇప్పటివరకూ విజయ్ సీరియస్ లుక్‌లో ఉన్న ఫొటోలు పంచుకున్న చిత్రబృందం తాజాగా ఓ లవ్లీ పోస్టర్‌ను షేర్ చేసింది. 'ప్రపంచంతో పోరాడతాడు.. ప్రేమకు లొంగిపోతాడు' అంటూ విజయ్‌కు విషెస్ తెలిపింది. ఇందులో విజయ్‌కు జోడీగా కీర్తి సురేశ్ కనిపించనున్నారు. దిల్‌రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల ఆయన ఇందులో విజయ్ పాత్ర గురించి కొన్ని విషయాలు పంచుకున్నారు. 'విజయ్ దేవరకొండ ఇప్పటివరకు విభిన్నమైన సినిమాలు చేస్తూ వచ్చాడు. కానీ, ఇలాంటి పూర్తిస్థాయి మాస్ పాత్ర ఇంతవరకు చేయలేదు. తొలిసారి ఈ సినిమాలో తనతో తూర్పుగోదావరి యాసలో మాట్లాడిస్తున్నాం. ఈ కథ విన్నప్పుడే నాకు చాలా వినూత్నంగా అనిపించింది. 80వ దశకం నేపథ్యంలోని ప్రపంచాన్ని మా సాంకేతిక నిపుణులంతా అద్భుతంగా పునఃసృష్టించారు' అని తెలిపారు.


# రావు బహద్దూర్ మూవీ విడుదల వాయిదా




వెర్సటైల్ నటుడు సత్యదేవ్, విలక్షణ దర్శకుడు వెంకటేష్ మహా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ సైకలాజికల్ డ్రామా 'రావు బహదూర్' విడుదల తేదీ మరోసారి మారింది. ఈ చిత్రాన్ని తొలుత జూన్ 5న విడుదల చేయాలని చిత్ర బృందం భావించినప్పటికీ, జూన్ 4న రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' విడుదల కానున్న నేపథ్యంలో బాక్సాఫీస్ వద్ద క్లాష్‌ను తప్పించడానికి మేకర్స్ వెనక్కి తగ్గారు. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు తన సొంత బ్యానర్ 'జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్' ద్వారా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ వెంకటేష్ మహా దర్శకత్వంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే మరియు ఎడిటింగ్ బాధ్యతలను కూడా స్వయంగా నిర్వహిస్తున్నారు. సత్యదేవ్ సరసన దీపా థామస్ కథానాయికగా నటిస్తుండగా, వికాస్ ముప్పాల, బాల పరాశర్, ఆనంద్ భారతి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఒక పురాతన రాజవంశం, వారసత్వం మరియు రహస్యాల చుట్టూ తిరిగే గ్రిప్పింగ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సత్యదేవ్ పవర్ ఫుల్ ఎల్డర్లీ లుక్‌లో కనిపించబోతున్నారు. '

# విజయ్ బర్త్‌డే..రణబాలి నుంచి గ్లింప్స్ విడుదల




టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు 'రణబాలి' చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. విజయ్‌కి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. తాజాగా ఈ సినిమా నుంచి కొత్త గ్లింప్స్‌ను పంచుకుంది చిత్రయూనిట్. టాక్సీవాలా వంటి ఘనవిజయం తర్వాత విజయ్ దేవరకొండ, దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ భారీ చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. 19వ శతాబ్దపు రాయలసీమ నేపథ్యంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ హిస్టారికల్ యాక్షన్ డ్రామాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో విజయ్ సరసన రష్మిక మందన్న 'జయమ్మ' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తుండగా, వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ చిత్రం కావడంతో ఫ్యాన్స్‌లో క్రేజ్ రెట్టింపు అయింది. ఈ చిత్రంలో మరో ప్రధాన ఆకర్షణ ఏమిటంటే, 'ది మమ్మీ' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ, సర్ థియోడర్ హెక్టర్ అనే బ్రిటిష్ అధికారిగా విలన్ పాత్రలో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ మరియు టి-సిరీస్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు అజయ్-అతుల్ సంగీతాన్ని అందిస్తుండగా, నీరవ్ షా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

# చరిత్రను ప్రశ్నిస్తున్న సంజయ్ దత్..




బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ప్రధాన పాత్రలో నటించిన 'ఆఖ్రీ సవాల్'మూవీ ట్రైలర్ తాజాగా విడుదలైంది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ అభిజీత్ మోహన్ వారంగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం, భారతదేశ చరిత్రలోని వివాదాస్పదా అంశాలపై రాబోతున్నట్లు తెలుస్తుంది.ఈ ట్రైలర్ చూస్తుంటే.. మహాత్మా గాంధీ హత్య వెనుక ఆరోపణలు, బాబ్రీ మసీదు కూల్చివేత, మరియు దేశంలో విధించిన ఎమర్జెన్సీ వంటి కీలక చారిత్రక ఘట్టాలను ఈ సినిమాలో ప్రశ్నించినట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ప్రొఫెసర్ గోపాల్ నద్కర్ణిగా సంజయ్ దత్ చాలా గంభీరమైన పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో అమిత్ సాధ్, సమీరా రెడ్డి, నీతూ చంద్ర మరియు త్రిధా చౌదరి కీలక పాత్రల్లో నటించారు. చాలా కాలం తర్వాత సమీరా రెడ్డి ఈ సినిమాతో వెండితెరకు రీ-ఎంట్రీ ఇస్తుండటం విశేషం. అంతేకాకుండా, ఈ సినిమా వినికిడి లోపం ఉన్న వారి కోసం 'ఇండియన్ సైన్ లాంగ్వేజ్' సపోర్ట్‌తో విడుదల కాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఈ చిత్రం మే 15న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

# శరణ్యా ప్రదీప్..నేను



బాధలోనైనా నవ్వుతుంది. గాయపడినా మౌనంగా ఉంటుంది. కానీ ఆమె మౌనానికీ ఓ కథ ఉందంటూ రాబోతుంది 'నేను' చిత్రం. 'కథాసుధ' పేరిట వైవిధ్యమైన కథలతో ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ అలరిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా రూపొందిందే 'నేను'. సీనియర్ నటి జయసుధ కుమారుడు, నటుడు నిహార్ కపూర్ దర్శకత్వం వహించారు. శరణ్యా ప్రదీప్ ప్రధాన పాత్రలో నటించారు.

ఈ చిత్రం మాతృ దినోత్సవం సందర్భంగా ఆదివారం రాబోతుంది. ఈ సందర్భంగా జయసుధ 'స్త్రీ అంటే ఓర్పు.. ప్రతి క్షణం బాధ్యతల గురించి ఆలోచిస్తుంటుంది' అంటూ ఓ వీడియోను విడుదల చేశారు. జేఎస్‌కే ప్రొడక్షన్స్ హౌస్ సంస్థ నిర్మించింది.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com